పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శనివారం 19-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## యూఎస్‌లో ఆగని గన్ కల్చర్.. పార్కు, యూనివర్సిటీలో కాల్పులు

- ★అమెరికాలో మళ్లీ పెరిగిన కాల్పుల ఘటనలు
- ★కెంటకీలోని ఓ పార్కులో జరిగిన కాల్పుల్లో ఒకరు మృతి
- ★నాలుగేళ్ల చిన్నారితో సహా నలుగురికి గాయాలు
- ★వర్జీనియా యూనివర్సిటీలో మరో ఘటన, ఐదుగురికి గాయాలు
- ★కొద్దిరోజుల క్రితం జార్జియా స్కూల్‌లోనూ కాల్పుల ఘటన



అమెరికాలో గన్ కల్చర్ మరోసారి పంజా విసిరింది. నిన్న ఒక్కరోజే కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో జరిగిన రెండు వేర్వేరు కాల్పుల ఘటనల్లో ఒకరు మరణించగా, చిన్నారులతో సహా తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర భయాందోళనలకు కారణమయ్యాయి. - మిగతా 2 లో

## ఒకవైపు సైనిక విన్యాసాలు మరోవైపు కిమ్‌తో స్నేహమంటున్న ట్రంప్

- కొరియా ద్వీపకల్పంలో అసలేం జరుగుతోంది!
- కిమ్ జాంగ్ ఉన్‌తో తన బంధం గొప్పదంటూ పాత ఫొటోను పంచుకున్న ట్రంప్
- అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై తీవ్రంగా స్పందించిన ఉత్తర కొరియా
- ఇది 'అణు కూటమి'గా మారుతోందని, తీవ్రంగా స్పందిస్తామని ప్యాంగ్యాంగ్ వార్నింగ్
- కొత్త స్థాయి ముప్పును కొత్త స్థాయి నిరోధక శక్తితో ఎదుర్కొంటామని స్పష్టీకరణ
- ఇటీవలే బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి ఉద్రిక్తతలను పెంచిన ఉత్తర కొరియా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మధ్య సంబంధాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. తాజాగా ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో కిమ్‌తో ఉన్న - మిగతా 2 లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి

# రంగంలోకి రెవెన్యూ అధికారులు



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది.

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక

## మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి



- స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటోకు మంత్రి ఉత్తమ్ షరతు
- సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తామని స్పష్టం
- పేదల రేషన్ కార్డుల విషయంలో రాజకీయాలు వద్దని హితవు
- రాష్ట్రం సన్నబియ్యం ఇస్తుంటే, కేంద్రం దొడ్డు బియ్యమే ఇస్తోందని విమర్శ
- ప్రొటోకాల్ ప్రకారం రేషన్ షాపుల్లో ఇప్పటికే ప్రధాని ఫొటో ఉందని వెల్లడి

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న - మిగతా 2 లో

## ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను



- షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా
- బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని ప్రకటన
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని జోస్యం

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీతో - మిగతా 2 లో

## నేను గర్వపడే 'దిమాగీ నక్సల్'ను: మోదీకి చిదంబరం కౌంటర్



- 'దిమాగీ నక్సలిజం' దేశానికి కొత్త సవాల్ అన్న ప్రధాని మోదీ
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోని వ్యాఖ్యలపై రేగిన దుమారం
- తనను తాను 'దిమాగీ నక్సల్' అని గర్వంగా ప్రకటించుకున్న చిదంబరం
- ప్రధాని నిరాశలో ఉన్నారంటూ విమర్శించిన కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన 'దిమాగీ నక్సలిజం' (మేధోపరమైన - మిగతా 2 లో

## నెహ్రూ, ఇందిరలను దాటేసిన మోదీ

# ఎర్రకోట ప్రసంగాల్లో రికార్డ్

- ఎర్రకోట ప్రసంగాల నిడివిలో ప్రధాని మోదీ కొత్త రికార్డు
- దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానుల్లో అగ్రస్థానం
- 13 ప్రసంగాల్లోనే 1177 నిమిషాలు మాట్లాడిన నరేంద్ర మోదీ
- నెహ్రూ, ఇందిరాల కన్నా తక్కువ ప్రసంగాలు, కానీ రెట్టింపునకు పైగా సమయం




భారత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానమంత్రుల్లో, ఎర్రకోట నుంచి అత్యధిక సమయం

## సీఎం విజయ్ తల్లిపై నైనార్ నాగేంద్రన్ వివాదాస్పద వ్యాఖ్యలు

తీవ్రంగా ఖండించిన టీవీకే, అన్నామలై



- ★ఉదయనిధిని ఉద్దేశించి మీ తండ్రి ఎక్కడ అని ప్రశ్నించిన విజయ్
- ★ఇంట్లో ఉన్న తల్లిని అడిగితే తెలుస్తుందన్న నాగేంద్రన్
- ★సీఎం తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను అంగీకరించలేమన్న అన్నామలై

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తల్లిని ఉద్దేశించి తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ - మిగతా 2 లో

## చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్



- చంద్రగిరి సమీపంలో ఏనుగుల సంచారంతో ప్రజలు ఆందోళన
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం
- డ్రోన్లతో నిఘా, రాత్రి పూట గస్తీ పెంచాలని కీలక సూచనలు
- పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందిస్తామని హామీ
- పరిస్థితిని బట్టి హనుమాన్ బృందాలను మోహరించాలని ఆదేశం

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రవారిపాలెం మరియు సమీప గ్రామాల్లో ఏనుగుల గుంపు సంచారం స్థానికంగా - మిగతా 2 లో

## విజయవాడలో డీఎస్సీ టీచర్ల 'ఆత్మగౌరవ ర్యాలీ'.. వైసీపీపై ఫైర్



- విజయవాడలో మెగా డీఎస్సీ టీచర్ల ఆత్మగౌరవ ర్యాలీ
- వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఉపాధ్యాయుల తీవ్ర ఆగ్రహం
- ప్రచారం ఆపకుంటే ప్రకాశం బ్యారేజీలో కలిపేస్తామని హెచ్చరిక
- ర్యాలీలో పాల్గొన్న వేలాది మంది నూతన ఉపాధ్యాయులు
- కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే కించపరుస్తున్నారని ఆవేదన

తమ నియామకాలపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారంటూ మెగా - మిగతా 2 లో

# సీఎం క్యాంప్ ఆఫీసులో మహిళలకు 'హై టీ'

- ఆత్మీయంగా పలకరించిన చంద్రబాబు.. ఫొటోలు ఇవిగో!
- 'స్త్రీ శక్తి' పథకం ఏడాది పూర్తైన వేళ ప్రత్యేక కార్యక్రమం
- మహిళలతో కలిసి పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన సీఎం
- క్యాంప్ కార్యాలయంలో మహిళా లబ్ధిదారులకు తేనీటి విందు
- తమ భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రికి వివరించిన మహిళలు
- అమరావతి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం




ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం శనివారం ఓ అరుదైన, ఆత్మీయ కార్యక్రమానికి వేదికైంది. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా తేనీటి విందు (హై టీ) ఇచ్చి, వారితో

## విజయవాడలో డీఎస్సీ టీచర్ల 'ఆత్మగౌరవ ర్యాలీ'.. వైసీపీపై ఫైర్

మొదటి పేజీ తరువాయి – డీఎస్సీ-2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ఆదివారం విజయవాడలో భారీ 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న ఆరోపణలు వెంటనే ఆపకపోతే వైసీపీని ప్రకాశం బ్యారేజీలో కలిపేస్తామంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 7,000 మందికి పైగా నూతన ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శన, అంబేద్కర్ స్మృతివనం వరకు కొనసాగింది. "వైసీపీ విష ప్రచారం నశించాలి", "టీచర్ల ఆత్మగౌరవాన్ని కించపరచొద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కష్టపడి చదివి, మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వ ఉద్యోగం సాధించామన్న కనీస సంతోషాన్ని వైసీపీ నేతలు తమ విష ప్రచారంతో దూరం చేస్తున్నారని వాపోయారు. తమ ప్రతిభను శంకించి, నియామకాలపై బురద జల్లడం వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు మానసికంగా కుంగిపోతున్నామని తెలిపారు. ఇప్పటికే కర్నూలు, తిరుపతితో పాటు పలు జిల్లాల్లో ఇలాంటి నిరసన ర్యాలీలు నిర్వహించామని, అయినా వైసీపీ నేతల తీరు మారకపోవడం దారుణమన్నారు. తమపై విమర్శలు చేస్తున్న వారికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసనను నిర్వహించారు. తమపై విష ప్రచారం తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ చేతబడి చేయిస్తోంది.. సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు!

మొదటి పేజీ తరువాయి – కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని, మరో 10 వేల పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, యువత ప్రతిపక్షాల మాయలో పడకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసిన సీఎం, ఇది కేవలం కాగితం ముక్క కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవ కార్డు అని అన్నారు. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇచ్చి స్కామ్‌లు చేస్తే, తాము సన్నబియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో గతంలో నాసిరకం పంపిణీ చేస్తే, తాము పాలపిట్ట, చిలకపచ్చ రంగు చీరలతో మహిళల గౌరవం పెంచామని తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ బాగుపడకూడదని, రాష్ట్రంలో కరువు రావాలని కోరుకుంటూ బీఆర్ఎస్ నేతలు చేతబడులు, అఘోర పూజలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటక, తమిళనాడు ఆలయాల్లో అర్ధరాత్రి చేసిన పూజల రహస్యాన్ని బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తాము మంజూరు చేసిన 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల గ్రామాల్లోనే ఓట్లు అడుగుతామని, బీఆర్ఎస్ వారు కట్టిన డబ్బా ఇళ్ల వద్ద ఓట్లు అడగగలరా? అని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. రాహుల్ గాంధీ రాముడైతే, జగ్గారెడ్డి హనుమంతుడని కొనియాడారు. అనంతరం నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు.

## మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి

మొదటి పేజీ తరువాయి – డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే, కార్డులపై ప్రధాని ఫొటోను ముద్రించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చే ఈ పథకం విషయంలో అనవసర వివాదాలు సృష్టించవద్దని ఆయన హితవు పలికారు. సూర్యాపేటలో నిన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ బియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేసేందుకు రూ. 14.9 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు తగినంత ఆర్థిక సహకారం అందించకుండానే రేషన్ బియ్యం పంపిణీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పట్ల ఉన్న గౌరవంతో, ప్రొటోకాల్‌కు అనుగుణంగా ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటోను ప్రదర్శిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చిత్రాలను కార్డులపై ముద్రించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను

మొదటి పేజీ తరువాయి – భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్ ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు. పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి పంపించేశారని, సస్పెన్షన్‌కు ఏడాది ముందు నుంచే తనను పక్కన పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన తండ్రి కేసీఆర్‌ను తాను ఎన్నడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు. తన నూతన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. "మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు" అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సరికొత్త చరిత్ర సృష్టిస్తానని ధీమాగా చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లోనే 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.

## యూఎస్‌లో ఆగని గన్ కల్చర్.. పార్కు యూనివర్సిటీలో కాల్పులు



మొదటి పేజీ తరువాయి – వివరాల్లోకి వెళితే.. కెంటకీ రాష్ట్రంలోని లెక్సింగ్టన్ నగరంలో ఉన్న చార్లెస్ యంగ్ పార్కులో శనివారం సాయంత్రం దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో నాలుగేళ్ల చిన్నారి, 14 ఏళ్ల బాలుడు, మరో ఇద్దరు పెద్దలు ఉన్నారని లెక్సింగ్టన్ పోలీస్ చీఫ్ లారెన్స్ వెదర్స్ తెలిపారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు లెక్సింగ్టన్ డౌన్‌టౌన్‌లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అయితే, ఈ ఘటనకు సంబంధించి నిందితుల వివరాలను పోలీసులు ఇంకా వెల్లడించలేదు. ఇదే తరహాలో వర్జీనియా స్టేట్ యూనివర్సిటీలోనూ శనివారం తెల్లవారుజామున కాల్పుల ఘటన చోటుచేసుకుంది. యూనివర్సిటీలోని ఓ రెసిడెన్స్ హాల్ వెలుపల జరిగిన ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే క్యాంపస్‌ను తాత్కాలికంగా లాక్‌డౌన్ చేశారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మిగిలిన వారికి ప్రాణాపాయం లేదని యూనివర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ఘటన విద్యార్థుల్లో ఆందోళన నింపింది. కాగా, కొద్ది రోజుల క్రితం బుధవారం జార్జియాలోని ఓ హైస్కూల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. వరుసగా విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో జరుగుతున్న ఈ కాల్పుల ఘటనలు అమెరికాలో తుపాకీ నియంత్రణ చట్టాలపై చర్చను మరోసారి తెరపైకి తెచ్చాయి.

## చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి – తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. శేషాచలం అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఈ ఏనుగులు రాత్రివేళల్లో పంట పొలాలపై పడి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నాయి. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. డ్రోన్ల సహాయంతో ఏనుగుల సంచార మార్గాలను గుర్తించి, ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమీప గ్రామాల ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ సరిహద్దు గ్రామాల్లో రాత్రివేళల్లో ప్రత్యేక గస్తీ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలు పొలాల వద్దకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్థానిక సమాచార వ్యవస్థలు, మైకులు, మొబైల్ సందేశాల ద్వారా ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం మన ప్రథమ కర్తవ్యం. ఏనుగుల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. క్షేత్రస్థాయి సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షించాలి. అవసరమైతే, ప్రజల భద్రత కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన 'హనుమాన్' (హెచ్.యు.ఎం.ఏ.ఎన్ … Healing and Nurturing Units for Monitoring, Aid and Nursing of Wildlife ) బృందాలను సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరించాలి" అని అధికారులకు స్పష్టం చేశారు. ఏనుగుల దాడుల్లో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. పంట నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు రూపొందించిన వెంటనే, అటవీశాఖ నిబంధనల ప్రకారం బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా భయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా ఉంటూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ఏనుగులు కనిపించిన వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు ముమ్మరం చేశారు.

## సీఎం క్యాంప్ ఆఫీసులో మహిళలకు 'హై టీ'







మొదటి పేజీ తరువాయి – ముఖాముఖిగా మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం ప్రవేశపెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం "స్త్రీ శక్తికి సంవత్సరం – రెట్టింపైన ఆత్మగౌరవం" పేరుతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నుంచి నేరుగా మహిళలతో కలిసి ఓ పల్లె వెలుగు బస్సులో క్యాంప్ కార్యాలయం వరకు ప్రయాణించారు. ప్రయాణంలో వారితో మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ, వారి కుటుంబ వివరాలు, ఆర్థిక పరిస్థితులు, పథకం ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం మహిళలకు సూచించారు. ఎన్నికల సమయంలో కొందరు పెట్టే ప్రలోభాలకు గురికావద్దని, అలాంటి వాటికి వ్యతిరేకంగా మహిళలే ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో మీ లక్ష్యాలు ఏమిటని ఆయన ప్రశ్నించగా, మహిళల నుంచి స్ఫూర్తిదాయకమైన సమాధానాలు వచ్చాయి. కడపకు చెందిన ఓ ముస్లిం మహిళ తన డ్వాక్రా సంఘం ద్వారా రూ. కోటి పెట్టుబడితో వ్యాపారం చేయాలనేది తన లక్ష్యమని చెప్పగా, విశాఖకు చెందిన ఉద్యోగిని ఏఐ రంగంలో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఉందని వివరించారు. 'స్త్రీ శక్తి' పథకం వల్ల తమకు నెలకు సుమారు రూ. 3 వేలు ఆదా అవుతున్నాయని కొందరు యువతులు తెలిపారు. ప్రభుత్వ పథకాలతో తాము ఆర్థికంగా బలపడి, మరికొందరికి ఉపాధి కూడా చూపగలుగుతున్నామని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కాకినాడకు చెందిన ఓ మత్స్యకార మహిళ మాట్లాడుతూ, ఉచిత ప్రయాణం వల్ల చేపల విక్రయాలకు వివిధ ప్రాంతాలకు సులువుగా వెళ్లగలుగుతున్నానని, నెలకు సుమారు రూ.4,000 ఆదా అవుతోందని వివరించారు. ఆ డబ్బుతో తన ఆరోగ్య అవసరాలు తీరుతున్నాయని తెలిపారు. నంద్యాలకు చెందిన మరో మహిళ మాట్లాడుతూ, స్త్రీ శక్తితో పాటు ఇతర పథకాల ద్వారా తాను లబ్ధి పొందుతున్నానని, నెలకు రూ.1,500 వరకు ఆదా చేస్తున్నానని చెప్పారు. అనంతపురం జిల్లాకు చెందిన చేనేత మహిళ మాట్లాడుతూ, ముడిసరుకు కొనుగోలుకు, నేసిన చీరలను మార్కెట్లకు తరలించడానికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు. గతంలో తన భర్త ఒక్కరే వ్యాపారం చూసుకునేవారని, ఇప్పుడు తాను కూడా బయటకు వెళ్లి వ్యాపారాన్ని విస్తరించగలుగుతున్నానని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తాము ఆర్థికంగా ఎదగడమే కాకుండా, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నామని పలువురు మహిళలు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా, అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని వారు కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారు. వెంటనే వారి కోసం రాజధాని పర్యటనకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నెహ్రూ, ఇందిరలను దాటేసిన మోదీ... ఎర్రకోట ప్రసంగాల్లో రికార్డ్



మొదటి పేజీ తరువాయి – ప్రసంగించిన నేతగా ఆయన నిలిచారు. ప్రసంగాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, మొత్తం ప్రసంగ సమయం పరంగా మాజీ ప్రధానులందరి కంటే ఆయన ముందంజలో ఉండటం విశేషం. ప్రధాని మోదీ ఇప్పటివరకు 13 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ద్వారా మొత్తం 1,177 నిమిషాలు పాటు ప్రసంగించారు. ఇదే క్రమంలో, 16 ప్రసంగాల్లో ఇందిరా గాంధీ 504 నిమిషాలు, 10 ప్రసంగాల్లో మన్మోహన్ సింగ్ 417 నిమిషాలు, 17 ప్రసంగాల్లో జవహర్‌లాల్ నెహ్రూ 400 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీల కంటే మోదీ తక్కువ సార్లు ప్రసంగించినప్పటికీ, వారిద్దరి మొత్తం ప్రసంగ సమయం కంటే రెట్టింపునకు పైగా మాట్లాడారు. మౌలిక సదుపాయాలు, డిజిటల్ కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యం సాధన వంటి అంశాలపై ప్రభుత్వ విజయాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరంగా తెలియజేయడానికే ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రసంగాలకు ప్రాధాన్యతనిచ్చారు.

## సీఎం విజయ్ తల్లిపై నైనార్ నాగేంద్రన్ వివాదాస్పద వ్యాఖ్యలు



మొదటి పేజీ తరువాయి – నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపాయి. డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌ను ఉద్దేశించి "మీ నాన్న ఎక్కడ?" అంటూ అసెంబ్లీలో విజయ్ చేసిన విమర్శలపై స్పందిస్తూ నైనార్ నాగేంద్రన్ ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో 'తండ్రి' కోసం వెతకడం కాకుండా, ఇంట్లో ఉన్న తల్లిని అడిగితేనే తండ్రి ఎవరో తెలుస్తుందంటూ నాగేంద్రన్ వ్యాఖ్యానించారు. ఈ తరహా వ్యాఖ్యలపై టీవీకే వర్గాలు తీవ్రంగా మండిపడ్డాయి. నైనార్ నాగేంద్రన్ ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా కాకుండా వీధి చివర మాట్లాడే వ్యక్తిలా మాట్లాడారని విద్యాశాఖ మంత్రి రాజమోహన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తన పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడుకుంటూ మాట్లాడాలని హితవు పలికారు. ఈ వివాదంపై బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కూడా తీవ్రంగా స్పందించారు. నైనార్ నాగేంద్రన్ రాజకీయ సంస్కృతి, ఎల్లలను దాటి మాట్లాడారని ఆయన ఖండించారు. తమిళనాడు రాజకీయాన్ని ఈ స్థాయిలో దిగజార్చడం అత్యంత విచారకరమని, విజయ్ తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఎంతమాత్రం అంగీకరించలేమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. విధానపరమైన వ్యత్యాసాలు, ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేయడం సహజమే అయినప్పటికీ... కుటుంబ సభ్యులను, ముఖ్యంగా తల్లిని లాగి మాట్లాడడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

## నేను గర్వపడే 'దిమాగీ నక్సల్'ను: మోదీకి చిదంబరం కౌంటర్



మొదటి పేజీ తరువాయి – నక్సలిజం) వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. ప్రధాని వ్యాఖ్యలకు కౌంటర్‌గా, తాను 'గర్వపడే దిమాగీ నక్సల్' అని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ప్రకటించారు. ప్రధాని చేసిన వ్యాఖ్యల అనంతరం ఆదివారం ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "నేను గర్వపడే దిమాగీ నక్సల్‌ను!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, దేశంలో సాయుధ నక్సలిజాన్ని బలహీనపరచడంలో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. అయితే, 'దిమాగీ నక్సలిజం' రూపంలో ఒక కొత్త సవాల్ పొంచి ఉందని హెచ్చరించారు. "అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను మనం వదిలించుకున్నాం. కానీ హింస, అశాంతిని సృష్టించడానికి 'దిమాగీ నక్సల్స్' అవకాశాల కోసం చూస్తున్నారు. వారు సమాజాన్ని తప్పుదోవ పట్టించాలనుకుంటున్నారు. ఈ 'దిమాగీ నక్సల్స్'ను గుర్తించి, వారిని ఏకాకులను చేయాలి. యువతను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. రాజకీయ ప్రత్యర్థులపై ప్రధాని మోదీ రెచ్చగొట్టే పదజాలాన్ని వాడుతున్నారని, ఇది ఆయనలోని రాజకీయ నిస్పృహను ప్రతిబింబిస్తోందని ఆరోపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధాని వ్యాఖ్యలను తప్పుబట్టారు. గతంలో ఆయన ఉపయోగించిన 'అర్బన్ నక్సల్స్' పదాన్ని గుర్తుచేశారు. "మొదట ఆయన తన ప్రత్యర్థులను 'అర్బన్ నక్సల్స్' అన్నారు. ఇప్పుడు 'దిమాగీ నక్సల్స్' అంటున్నారు. ఇది ఆయన నిరాశకు స్పష్టమైన సంకేతం" అని జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతేకాకుండా, 'అర్బన్ నక్సల్స్' లేదా 'దిమాగీ నక్సల్స్' అని ముద్ర వేసిన వారు డిమాండ్ చేసిన అనేక అంశాలను చివరికి ప్రధాని మోదీయే అమలు చేస్తుంటారని ఆయన ఆరోపించారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.. రంగంలోకి రెవెన్యూ అధికారులు



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అసెంబ్లీలో జీరో అవర్‌లో
# గళం విప్పినపినపాక ఎమ్మెల్యే



**మణుగూరు సెప్టెంబర్ 18 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** రాష్ట్రంలో ఇటీవల విడుదలైన పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన స్థానిక ఆదివాసీ, గిరిజన నిరుద్యోగులకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు . అసెంబ్లీ జీరో అవర్‌లో ఆయన ఈ సమస్యను ప్రత్యేకంగా లేవనెత్తారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 49 (2018) ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంది. కానీ, జూలై 29, 2026న పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన తాజా నోటిఫికేషన్‌లో గిరిజనులకు 75 శాతం రిజర్వేషన్ల ప్రస్తావన లేదు. గతంలో 2017, 2018, 2022 సంవత్సరాల్లో వచ్చిన నోటిఫికేషన్లలో ఈ నిబంధనను పొందుపరిచారని, అలాగే పక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో 75 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని, నూతన నోటిఫికేషన్‌లో జీవో 49ని అమలు చేసి స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి








### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026:** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జి. పి. కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా ఉండేలా జాబితా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాడి గ్రామంలో భూభారతి
# భూముల రిసర్వే కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** వేల్పూరు మండలంలోని వాడి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూభారతి భూముల రీసర్వే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాసులు(ఏ డీ ఎస్ ఎల్ ఆర్) గ్రామ సర్పంచ్ గోలి రమ్య,ఉప సర్పంచ్ గోలి లింబాద్రి,ఆర్మూర్ డీ ఐ శేఖర్ వర్మ, నిజామాబాద్ డీ ఐ శశి కుమార్,లోకల్ డి ఐ జగన్నాథ్, సీ సి ప్రతాప్ కుమార్, సర్వేయర్ తులూష, జీ పీ ఓ మోహన్,కార్యదర్శి రాజేష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, వీ డి సి సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ-2026-27లో భాగంగా
# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, (పోరు తెలంగాణ -పినపాక నియోజవర్గ ప్రతినిధి -వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 18:-** గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ--2026-27 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఓ అనూష గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఓ అనూష గారు విద్యార్థులకు నాలుగు రకాల చెత్తను వేరు చేసే విధానం, ప్లాస్టిక్ రహిత గ్రామం, నీటి పొదుపు, మొక్కల పెంపకం, ప్రకృతి పరిరక్షణ, గ్రామ పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛత సందేశం చేరాలనే ఉద్దేశంతో పాఠశాల నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. స్వచ్ఛత, పచ్చదనం, చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 25 మంది విద్యార్థులు పాల్గొనగా, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డిపిఓ అనూష గారి చేతుల మీదుగా మొదటి మూడు బహుమతులు అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా పెన్నులను అందజేశారు. సర్పంచ్ బానోత్ సదర్ లాల్ గారు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం గ్రామపంచాయతీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను తడి, పొడి తదితర రకాలుగా వేరు చేసి పంచాయతీకి అందించాలని సూచించారు. పచ్చదనం పెరిగితేనే మన గ్రామం ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యార్థులు స్వచ్ఛతకు రాయబారులుగా మారి తమ ఇళ్లలో, గ్రామంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి చెత్త సేకరణ కోసం అదనంగా మరో ట్రాక్టర్ అవసరాన్ని డిపిఓ అనూష గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె కృషితో ట్రాక్టర్ కొనుగోలుకు సహకారం అందిందని, ఇందుకు డిపిఓ గారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు గారు,ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాశరావు, పాఠశాల హెచ్ఎం యోగితా వేణి మరియు ఇతర ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి యాకుబ్, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామంలో
# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

### అధ్యక్షులు ధరణి మణికంఠ ఆచార్య ఆధ్వర్యంలో





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో విరాట్ విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠ ఆచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ప్రత్యేక పూజలతో ఎంతో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మ లేని విశ్వంబు లేదని స్వయంభుగా విశ్వకర్మ జన్మించారని ఈ సృష్టికి ప్రతి సృష్టి చేసిన వారు విశ్వకర్మ దేవతలకు దేవ గురువైన విశ్వకర్మను అన్ని కులాల వారు ప్రార్థించాలని కోరారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధరణి మణికంఠ ఆచారి గడ్డం వెంకటేశ్వర్లు కందుకూరి రాజన్న సేపూరి రవీంద్ర చారి సేపూరి కనకాచారి ధరణి బిక్షపతి వీరి ఆధ్వర్యంలో అన్న అన్న ప్రసాదన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ దంపతులు పిట్టల సరిత రవికుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి స్వామి బండి రాజ్ కుమార్ తూడి సతీష్ రాయల ప్రశాంత్ దావల్ల ప్రవీణ్ అనవేనా సంతోష్ జుజ్జుర్ అనిల్ లింగయ్య కొమురయ్య రాజు గ్రామస్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నాగంపేట్ గ్రామంలో స్వచ్ఛత
# హి సేవా కార్యక్రమాలు ఏర్పాటు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత హీ సేవ,చెత్త సేకరించే విధానం గురించి,ప్లాస్టిక్ నియంత్రణ, గ్రామం చెత్త డంపింగ్ యార్డ్ దగ్గర పనితీరు, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ,నీటిని నిల్వ చేసే విధానం,నీటిని వృధా చేయవద్దని తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి మదన్ కుమార్,పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, వార్డు సభ్యులు బోండ్ల రవికుమార్, గొల్ల ముత్తన్న, గంగమణి,ఎఫ్ ఏ గంగాధర్, మహిళా సంఘం సిఏ వనిత, అంగన్వాడి టీచర్లు అంబిక రాణి, విజయ, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నంత పాఠశాలలో స్వచ్ఛత ఈ సేవ 2026-27 కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప సర్పంచ్



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ – పినపాక నియోజకవర్గం ప్రతినిధి –వల్లెపోగు రాము)అశ్వాపురం సెప్టెంబర్18:–** ఈరోజు చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ కొరస అలివేలు మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా 2026 – 27 కార్యక్రమంలో మనందరం శుభ్రత గురించి అవగాహన పెంచుకోవాలని అలాగే తడి చెత్త పొడి చెత్తలో నాలుగు రకాలుగా విభజించి మన ఇంట్లో వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ వచ్చినప్పుడు విడివిడిగా ఇవ్వాలని తెలియజేయడం జరుగింది. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామని అప్పుడే మన పల్లెలు మన గ్రామం బాగుంటాయని తెలిపారు పరిశుభ్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ పంచాయతీ కార్యదర్శి జ్యోతి అంగన్వాడి టీచర్ అరుణకుమారి ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సునీల్ బాలాజీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# గూడెంలో టీమ్ రుద్ర ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం





**దండేపల్లి, మంచిర్యాల జిల్లా:** దండేపల్లి మండలం గూడెం గ్రామంలో టీమ్ రుద్ర ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. టీమ్ రుద్ర సభ్యులు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజానికి తమ వంతు సేవ అందించాలనే ఉద్దేశంతో భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ రుద్ర సభ్యులు, గ్రామ యువకులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

## బాలాపూర్ వినాయకుని దర్శనానికి రావాలని సీఎం, డిప్యూటీ సీఎంకు ఆహ్వానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 18, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు టి పి సి సి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్ కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ
# కార్యదర్శిగా సంజీవ్ గౌడ్ నియామకం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** నిజామాబాద్ జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా బాల్కొండ నియోజకవర్గం నుంచి సంజీవ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని చెప్పారు. జిల్లా అధ్యక్షులు కాటిపల్లి నాగేష్ రెడ్డికి,మాజీ ప్రభుత్వ విప్ అనిల్ కుమార్ కి మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కి, బాల్కొండ కాన్స్టెన్సీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

## బాల్కొండ కేజీబీవీ పాఠశాలలో
# వెయిట్ స్వీపర్ దరఖాస్తుకు ఆహ్వానం




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వెయిట్ స్వీపర్ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ జి.భవాని తెలిపారు. ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి,18-35 వయసు కలవారు అర్హులకు తెలిపారు. ఆసక్తికర మహిళలు ఈనెల 19 నుండి 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 7671 930 877 కు సంప్రదించాలని కోరారు.

# ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు క్యూ కడుతున్న కంపెనీలు

**పూర్తికావస్తున్న స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులు..**

**ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం కలిస్తే ఎంతో అభివృద్ధి..**

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్..**



**మహేశ్వరం, సెప్టెంబర్ 18, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రకాల కంపెనీలు క్యూ కడుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్ బీ ఐ డేటా సెంటర్ కు మీర్ ఖాన్ పేటలో పది ఎకరాలు కేటాయించేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించడం జరిగిందని తెలిపారు. అమెజాన్, టి సి ఎస్, హాస్పిటాలిటి అతిపెద్ద డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. డిసెంబర్ 7 నుండి 9 వరకు రెండవ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్ లో ప్రపంచ దిగ్గజాల ఐటీ కంపెనీలు, జాతీయ, అంతర్జాతీయ విద్య, వైద్య సంస్థలు పాల్గొంటారని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ తో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేఎల్ఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం మండలం ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తే అతి తొందరలోనే మహేశ్వరం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

# ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ క్రీడలు ప్రారంభం

విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా
క్రీడల్లోనూ రాణించాలి: ఎంపీడీఓ లావణ్య

**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 18 :** ఈరోజు మండలంలోని సూరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చెన్నారావుపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు ఎంపీడీఓ లావణ్య, సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్, ఎంఈఓ రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లావణ్య మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులకు శారీరక ఉత్సాహంతో పాటు మానసిక దృఢత్వాన్ని, గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని, క్రమశిక్షణను నేర్పుతాయని అన్నారు. విద్యార్థులు సమగ్ర వికాసం సాధించాలంటే క్రీడలు తప్పనిసరి అన్నారు. క్రీడల కార్యదర్శి ఇమ్మడి సుజాత వార్షిక క్రీడా నివేదికను సమర్పించారు. 400 మంది విద్యార్థులకు ఏర్పాట్లు.. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారందరికీ ప్రాంగణంలోనే భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు అధ్యక్త రెడ్డి సౌజన్యంతో క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ-షర్టులు, షీల్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యా కవిత, సొసైటీ చైర్మన్లు మాదాటి శ్రీనివాస్, చల్ల శ్రీపాల్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్, నాయకులు గుండె రవి, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# తుర్రవారిగూడెం పంచాయతీ లో పింఛన్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్డెంట్ పిచ్చేశ్వరరావు

లబ్ధిదారుల ఇళ్ల వద్దే చేయూత పింఛన్ పత్రాల పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం, (పోరు తెలంగాణ - పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్18:-** తుర్రవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్హత పత్రాల పరిశీలన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వెరిఫికేషన్ ఆఫీసర్,అశ్వాపురం సూపర్డెంట్ పిచ్చేశ్వరరావు దరఖాస్తుదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి లబ్ధిదారులను, వారు సమర్పించిన అర్హత పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తూర్రంవారిగూడెం సర్పంచ్ కుంజా జాన్,ఉప సర్పంచ్ ధారావత్ హర్ష నాయక్ , పంచాయతీ కార్యదర్శి యాకుబ్ దాసు, పాటు మండల,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.



# ‘కల్పిత నాయకుడు’ వ్యాఖ్యలపై దళిత సంఘాల ఆగ్రహం: హమార ప్రసాద్ అరెస్టుకు డిమాండ్

రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తారా? నెక్కొండలో
అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, నిరసన

**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 18 :** ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ను “కల్పిత నాయకుడు” అంటూ హమార ప్రసాద్ అనే వ్యక్తి పుస్తక ఆవిష్కరణ చేయడాన్ని నిరసిస్తూ నెక్కొండ మండల దళిత ప్రజా సంఘాలు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. హమార ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను అవమానించడ మేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఆయన ఆశయాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. దళిత, గిరిజనుల మనోభావాలను ప్రభుత్వం పరిరక్షించాలని, ఇకపై ఎంతటి వారైనా రాజ్యాంగాన్ని కించపరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాదిగ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, మంద సురేష్, దళిత కవి మందుల పరమాత్మ, శ్రావణ్ కుమార్, ఈదునూరి శివాజీ, డా. ఈదునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# హరిపురం లో అన్నదానం



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం హరిపురం గ్రామంలోని శివాజీ నగర్‌లో కొలువుదీరిన లంబోదర యూత్ గణేష్ మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, యువకులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మరబోయిన పర్వతాలు యాదవ్, అట్టేపల్లి రాజు, బేరం అనిల్, సింగారపు కుమార్, ఆసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ బాన్సిలాల్

**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు :** చూపునిచ్చే సేవకు శ్రీకారం.. లయన్స్ క్లబ్ సేవలకు పోలీసుల సంపూర్ణ మద్దతు 22న చెన్నూర్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం.. పోస్టర్ ఆవిష్కరించిన సీఐ బాన్సిలాల్. చెన్నూర్ సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22వ తేదీ మంగళవారం నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బన్సిలాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వీఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ జాడి తిరుపతి, లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్, కోశాధికారి లయన్ సౌడం శ్రీనివాస్, లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు, లయన్ బండం మహేష్, లయన్ సౌడం సంతోష్,లయన్ పప్పిరెడ్డి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బాన్సిలాల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ తరఫున పూర్తి మద్దతు, సహకారం అందిస్తామని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కొమురం భీమ్ ఆసిఫాబాద్ టీజేఏ నూతన కమిటీ ఎన్నిక

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి
టీజేఏ జిల్లా కమిటీ స్పష్టం...

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు పార్వతి సురేష్ అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ముందుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు తుకారాం ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయనకు నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీల ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా పార్వతి సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం పనిచేస్తోందన్నారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మీర్జా షఫీ ఉల్లా బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరే సోమన్న మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ ఫజల్, దీకొండ సంజీవ్, ఎర్ర రాజశేఖర్, జిల్లా కార్యదర్శులుగా కుటికెల వెంకటస్వామి, సొల్ల సందీప్, కొత్తపల్లి రమేశ్, కే. శివ, జిల్లా ప్రచార కార్యదర్శిగా ఛాపలె మోరేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వద్నాల సందీప్, సంయుక్త కార్యదర్శులుగా జాడి శ్రీనివాస్, లతకారి శంకర్, కోశాధికారిగా తంగాళ్లపల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా కాచం గణేష్, అబ్దుల్ సఫీల్, సలాఉద్దీన్, అహ్మద్ అమీన్ ఎన్నికయ్యారు.



# కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ ఆర్ కృష్ణ




**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు :** చూపునిచ్చే సేవకు శ్రీకారం..! లయన్స్ క్లబ్ సేవలకు పోలీసుల సంపూర్ణ మద్దతు 22న చెన్నూరులో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం.. పోస్టర్ ఆవిష్కరించిన సీఐ ఆర్ కృష్ణ చెన్నూర్ సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22వ తేదీ మంగళవారం నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆర్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ జాడి తిరుపతి, లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్,లయన్ నిమ్మల విశాల,లయన్ పప్పిరెడ్డి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ ఆర్ కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ తరఫున పూర్తి మద్దతు, సహకారం అందిస్తామని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవినీతిని ప్రశ్నిస్తే బెదిరింపులా? సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి ఉపసర్పంచ్‌ల బాల గౌడ్ తీరుపై వార్డు సభ్యురాలు దేవోల్లా ప్రత్యూష రాములు ఆగ్రహం

మా సహాయం కోరినవారే..
మాపైనే ఫిర్యాదులు చేస్తున్నారు
సర్పంచ్, ఉపసర్పంచ్ తీరుపై 9వ వార్డు సభ్యురాలు
దేవోల్ల ప్రత్యూష రాములు తీవ్ర ఆరోపణలు
కక్ష సాధింపు, బెదిరింపులు,
అసభ్య పదజాలంతో వేధిస్తున్నారని వెల్లడి
ఇకపై మా జోలికి రాకుండాబాండ్
పేపర్‌పై రాసివ్వాలి: ప్రత్యూష డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్18. (పోరు తెలంగాణ న్యూస్) :** తమ సహాయం కోసం వచ్చిన వారే ప్రస్తుతం తమపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తూ, ఫిర్యాదులు చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫరీద్‌పేట్ గ్రామ 9వ వార్డు సభ్యురాలు దేవోల్ల ప్రత్యూష రాములు ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ కోల బాలగౌడ్ తీరుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్సీ మహిళా రిజర్వేషన్‌లో 9వ వార్డు సభ్యురాలిగా తాను ఎన్నికైన రెండు నెలల నుంచే వ్యక్తిగత కక్షలతో తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రత్యూష తెలిపారు. గ్రామంలో అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరించడం, ఇష్టానుసారంగా వ్యవహరించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. సంబంధిత వ్యక్తిపై గతంలో కేసులు, బైండోవర్ చర్యలు జరిగినప్పటికీ ప్రవర్తనలో మార్పు కనిపించలేదని పేర్కొన్నారు.

**అవినీతి వ్యవహారాన్ని బయటపెట్టడంతోనే కక్ష**

సర్పంచ్‌కు సంబంధించిన అవినీతి వ్యవహారాన్ని తన భర్త రాములు బయటపెట్టారని ప్రత్యూష తెలిపారు. ఆ వ్యవహారంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించినట్లు పేర్కొన్నారు. అనంతరం తమపై కక్ష పెంచుకుని సీఎం సచివాలయం, జిల్లా కలెక్టర్ ప్రజావాణి, ఎస్సీ కమిషన్ తదితర వేదికల్లో ఫిర్యాదులు చేశారని ఆరోపించారు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మాచారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరిన సమయంలో కంఠం సిద్ధ రాములు తానే సీఎం సచివాలయంలో ఫిర్యాదు చేసినట్లు అంగీకరించారని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో తాము సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ ఉద్యోగిని ఇకనైనా తమపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించినట్లు చెప్పారు.



**రాజీకి ప్రయత్నించినా.. సర్పంచ్ ఉప సర్పంచ్ నైన్త్ వార్డ్ దేవుల ప్రత్యూష రాములు రాజీకి అంగీకరించలేదు**

తమ మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు దోమకొండ మండల మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ వద్దకు వెళ్లి, రాములు వార్డులో ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించేందుకు సహకరిస్తామని, ఇకపై ఇబ్బందులు పెట్టకుండా రాజీ పడాలని కోరినట్లు ప్రత్యూష తెలిపారు. అయితే తమ భర్త ఎలాంటి రాజీకి అంగీకరించలేదని, దీంతో తమపై కక్షపూరితంగా మత, కుల రాజకీయాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇదిలా ఉండగా, సిద్ధ రాములు తన వద్దకు వచ్చి తప్పు జరిగిందని ఒప్పుకున్నారని, రాములు కాలబరి వద్దకు వచ్చి రాజీకి అంగీకరించారని గ్రామంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రత్యూష ఆరోపించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆమె స్పష్టం చేశారు.

**బెదిరింపులు, దూషణలు ఆపాలి**

తాను మహిళా ప్రజాప్రతినిధి అయినప్పటికీ తనను గౌరవించకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రత్యూష ఆరోపించారు. తాను ఇచ్చిన ఫిర్యాదులను ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ, ప్రాణహాని కలిగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఇకపై తమ కుటుంబ సభ్యుల జోలికి రాకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగంగా బాండ్ పేపర్‌పై రాతపూర్వక హామీ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. తమపై తప్పుడు ప్రచారం, బెదిరింపులు, వేధింపులు కొనసాగితే సంబంధిత అధికారులను ఆశ్రయించి చట్టపరమైన చర్యలు కోరుతామని స్పష్టం చేశారు.

**పంచాయతీ కార్యదర్శిపైనా ఫిర్యాదు చేస్తా**

గ్రామపంచాయతీ కార్యదర్శి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్, ఉపసర్పంచ్ సూచనల మేరకు వ్యవహరిస్తున్నారని ప్రత్యూష ఆరోపించారు. పంచాయతీ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇకనైనా తమ కుటుంబం జోలికి రాకుండా, వివాదాలకు స్వస్తి పలకాలని ఆమె కోరారు. ఇప్పటివరకు జరిగిన విషయాలను తాము క్షమిస్తున్నామని, ఇకపై ప్రశాంతంగా ఉండేందుకు సహకరిస్తే సమస్యను ఇంతటితో ముగించేందుకు సిద్ధంగా ఉన్నామని దేవోల్ల ప్రత్యూష రాములు మీడియా సమావేశంలో తెలిపారు. గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి మద్యంతో మభ్యపెడుతూ, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. సర్పంచ్ చేసిన అవినీతిని తన భర్త రాములు బయటపెట్టి ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి కట్టించడమే వారు తమపై కక్షగట్టడానికి కారణమని తెలిపారు. ఒక మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా భయభ్రాంతులకు గురిచేయడం, అసభ్య పదజాలంతో దూషించడం, చంపుతామని బెదిరింపులకు పాల్పడటం దారుణమన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో, ఎస్సీ కమిషన్‌లో, సీఎం సచివాలయంలో ఫిర్యాదులు చేయగా, మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విచారణ సమయంలో కొందరు తప్పు ఒప్పుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ కొందరు మధ్యవర్తుల ద్వారా రాజీకి ప్రయత్నిస్తూ, గ్రామంలో మాత్రం తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సెక్రెటరీ కూడా సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చేతిలో కీలుబొమ్మలా మారుతూ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, ఆమెపై కూడా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తమ పద్ధతి మార్చుకోవాలని, లేదంటే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ, బాండ్ పేపర్‌పై ఇక నుంచి తమ జోలికి రామని బహిరంగంగా రాసివ్వాలని డిమాండ్ చేశారు.

# హరిపురం లో కుంకుమ పూజ

గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం హరిపురం గ్రామంలో గుండేటి రజిత ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ ,అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, యువత, భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వినాయక స్వామి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గుండేటి రజిత ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలు, పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొట్టిముక్కుల

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సమిష్టిగా కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:సెప్టెంబర్ 18.(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్లాస్టిక్ రహిత గ్రామ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు. గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. కమ్యూనిటీల వారీగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు కొనుగోలు చేసి, వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో వాటిని వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తద్వారా పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసే వారికి ప్రోత్సాహకంగా స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా, ఐకేపీ సంఘ భవనంలో కమ్యూనిటీ కార్యక్రమాల కోసం నిత్య వినియోగానికి ఒక దాత 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

**ఆరు మహిళా సంఘాలకు కోటి రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు**

కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ఆరు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద మొత్తం కోటి రూపాయల రుణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంఘాల ప్రతినిధులకు అందజేశారు. మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాభివృద్ధి కార్యకలాపాలను చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గొట్టిముక్కుల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, నేల, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

ప్లాస్టిక్‌కు నో చెప్పండి వ్యాధులను నివారించండి.. నీరు, నేల, పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. గొట్టిముక్కుల గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, మరింత మందిని భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులతో అవగాహన కార్యక్రమం

ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించే స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్, అధికారులు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ప్రతి ఇంటికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పునర్వినియోగ జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్డీఏ పీడీ దామోదర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీఎల్‌పీఓ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ నిర్మాణ నిధుల కొరకు వినతి పత్రం అందజేత



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** జక్రాన్ పల్లి మండలంలోని చింతలూరు గ్రామ సర్పంచ్ నాగుల శ్రీనివాస్ రూరల్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిని కలిశారు. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధుల మంజూరు కొరకు వినతి పత్రం సమర్పించారు. ఆదర్శ రైతు చింతలూరు చిన్న కృష్ణుడు తన వ్యవసాయ పొలంలో 18 రకాల దేశీ వాలి రకాలను పండిస్తున్నందున ఎంఎల్ఏ కి వివరించి వారి పొలాన్ని సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పి హన్మాండ్లు,ప్రదీప్,లింబాద్రి పాల్గొన్నారు

## ఇద్దరు అందులకు వెలుగులు ప్రసాదించిన లింగయ్య





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండలం కొమిరె గ్రామ నివాసి కొట్టూరి లింగయ్య మరణించగా, సూత్రాల రవి నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా,ఒప్పుకోవడంతో వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలు సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యు ల కు సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, డాక్టర్ భీష్మాచారి, ప్రతినిధులు డాక్టర్ వేణు,క్యాతం మల్లేశం, అల్లం సతీష్,మేరుగు సారంగం,అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## వరి, ప్రత్తి పంటల సంరక్షణ చర్యలు



**పోరు తెలంగాణ, మంచిర్యాల సెప్టెంబర్ 18 :** రెడ్డిపల్లి దాంపూర్ గ్రామంలో వరి, ప్రత్తి పంటలలో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ల నివారణకు వ్యవసాయ శాఖ అధికారులు క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను సూచించారు.

**వరి పంట:**

పంటను ఆశిస్తున్నవి: కాండం తొలిచే పురుగు, ఆకుమడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరెడ్ 50 శాతం డబ్ల్యూ పి, పౌడర్ 2(గ్రామ్స్ /లీటర్ లేదా క్లోరోతింప్రోల్ 60 ఎంల్ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకున్నట్టయితే వాటి నివారించవచ్చు. అంతేకాకుండా వరిలో పోటాస్ లోపాన్ని కూడా గుర్తించడం జరిగింది. దాని నివారణకి 20 కిలోల పుటాష్ ఎకరానికి పొలంలో చల్లినట్లయితే దాన్ని నివారించుకునే అవకాశం ఉంది

**ప్రత్తి పంట:**

పంటను ఆశిస్తున్నవి: తెల్లదోమ, పచ్చ దోమ మరియు రసం పిలిచే పురుగుల నివారణకు నైటన్ పైరామ్ 25 శాతం డబ్ల్యూపి 120 గ్రామ్స్ ఎకరానికి లేదా పీటాలైఫెనపీరాడ్ 15 శాతం ఈసీ 200 ఎంల్ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి మంచిగా అని ఏవో అత్తె సుధాకర్ సూచించాడు.

## ఐబి యూత్ గణేశ్ మండలి వద్ద కుంకుమ పూజలు



**పోరు తెలంగాణ మంచిర్యాల, సెప్టెంబర్ 18 :** భీమారం మండల కేంద్రంలోని అవడం ఎక్స్ రోడ్, ఐబి యూత్ గణేశ్ మండలిలో శుక్రవారం కుంకుమ పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు పురస్కరించుకుని ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. వేద పండితులు తిరునగిరి ప్రవీణాచార్యులు స్వామివారికి శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు, విశేష పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. మండలి నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయగా, పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇందారంలో భూగర్భ జల సంరక్షణ నిర్మాణాల పరిశీలన





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 18 :** జైపూర్ మండలం ఇందారం టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలో (ఎంజిఎన్ఆర్జిఎస్ )వి బి జి రాంజీ పథకాల ద్వారా చేపడుతున్న భూగర్భ జల సంరక్ష పనులను సెంట్రల్ భూగర్భ శాఖ శాస్త్రవేత్త అయిన రాంబాబు పరిశీలించడం జరిగింది, గ్రామంలో వివిధ రకాలుగా భూగర్భ జలాలను సంరక్షించే విధానంను ప్రశంసించడం జరిగింది, మరింతగా ఫారం పాండ్, పార్కులేషన్ ట్యాంక్ లు, ఇంకుడు గుంతలు, ట్రెంచ్లు నిర్మాణం చేపట్టాలని గ్రామపంచాయతీ కి సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు స్థానిక సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ , టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్,ఏపీ డి శ్రీనివాస్ ఏ పీ ఓ బాలయ్య ,ఈసీ రాజమౌళి , సదానందం ఏపీ డి , పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, శ్రీనివాసుటెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## మణుగూరులో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఘనంగా పాలాభిషేకం





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గం ప్రతినిధి వల్లెపోగు రాము) మణుగూరు సెప్టెంబర్18:-** వెనుకబడిన వర్గాలు మరియు ఆదివాసీ అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో అమలులో ఉన్న 6% రిజర్వేషన్లు గిరిజనుల వెనుకబాటుతనాన్ని, అభివృద్ధి లేమిని పూర్తిగా తొలగించలేకపోయాయని గమనించి,జనాభా పెరుగుదలకు అనుగుణంగా రిజర్వేషన్లను 10%కి పెంచిన ఘనత ఆయనదే. గిరిజన రిజర్వేషన్ల పెంపు పూర్తయి 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, జిల్లా ప్రజానీకం మరియు గిరిజన సమాజం తరఫున కేసీఆర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలో ఆదివాసీలు, శ్రేయోభిలాషులు మరియు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ గారి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలు:

మా ఊరిలో మా రాజ్యం (తండాల పంచాయతీలు): దశాబ్దాల తరబడి ఆదివాసీలు కోరుతున్న "మా ఊరిలో మా రాజ్యం" కల నెరవేరుస్తూ, ప్రతి తండా మరియు గూడేన్ని ప్రత్యేక పంచాయతీలుగా మార్చారు. దీనివల్ల అనేకమంది గిరిజనులు, మహిళలు సర్పంచులుగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.

ఆత్మగౌరవ భవనాలు:హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో బంజారాలు మరియు ఆదివాసీల కోసం వేర్వేరుగా రెండు భారీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించి గిరిజన సమాజానికి అంకితం చేశారు.

పోడు భూములకు పట్టాలు: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయగా, ఒక్క ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోనే 1.5 లక్షల ఎకరాలకు పట్టాలు అందించారు.

రైతుబంధు ఑ ఉచిత విద్యుత్:లి పోడు భూముల రైతులకు తక్షణమే రైతుబంధు, రైతుభీమా పథకాలను వర్తింపజేశారు. అలాగే, రైతుల సాగునీటి సౌకర్యార్థం ?400 కోట్ల నిధులతో ఆదిలాబాద్ నుండి అశ్వారావుపేట వరకు 3-ఫేస్ విద్యుత్ లైన్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన కేసీఆర్ గారికి, బిఆర్ఎస్ పార్టీకి మరియు వారి కుటుంబానికి ఆదివాసీ సమాజం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. రానున్న రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం గిరిజనులు, పార్టీ శ్రేణులు మరియు ఉద్యమకారులు గట్టిగా నిలబడతారని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డిపిఓ అనూష

**డిపిఓ ను ఘనంగా సన్మానించిన సర్పంచ్ మర్రి సంధ్య..**





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ -పినపాక నియోజకవర్గం ప్రతినిధి- వల్లెపోగు రాము) అశ్వాపురం సెప్టెంబర్ 18:-** ఈరోజు జిల్లా పంచాయతీ అధికారి అనూషగారు వివిధ గ్రామపంచాయతీల పర్యటనలో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీలో గల రికార్డులను పరిశీలించి, పారిశుద్ధ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకొని అనంతరం డంపింగ్ షెడ్,వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాల రావు ,ఉప సర్పంచ్ శివారెడ్డి, సెక్రటరీ సంధ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ-నెట్‌లో సత్తా చాటిన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు







**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 18(పోరు తెలంగాణ ప్రతినిధి,జీవిరత్నం) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), పాల్వంచకు చెందిన ఇద్దరు అధ్యాపకులు యూజీసీ-నెట్ పరీక్షలో అర్హత సాధించారు. వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన హెచ్. శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన భూక్య నరసింహారావు యూజీసీ-నెట్‌లో అర్హత సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ మాట్లాడుతూ, అధ్యాపకులు యూజీసీ-నెట్‌లో అర్హత సాధించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. వారి విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధనా రంగంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు యూజీసీ-నెట్‌లో అర్హత సాధించిన హెచ్. శ్రీనివాసరావు, భూక్య నరసింహారావులను అభినందించారు. వారి భవిష్యత్ విద్యా, పరిశోధనా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పేపర్ ప్లేట్లు వద్దు, స్టీల్ ప్లేట్లు ముద్దు, సర్పంచ్ వినూత్న ప్రయత్నం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** మోర్తాడ్ మండలంలోని ధర్మోర సర్పంచ్ మానస, లక్ష్మణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గణేష్ మండపాల వద్ద అన్నదానం నిర్వహించే సమయంలో పేపర్ ప్లేట్లు వాడకుండా మండప నిర్వాహకులకు ఉచితంగా స్టీల్ ప్లేట్లను,స్టీల్ గ్లాసులు అందజేశారు. పేపర్ ప్లేట్లలో భోజనం చేస్తే జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఫంక్షన్స్ లో పేపర్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను,గ్లాసులు మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని దుకాణాలలో ఇటువంటి ప్లాస్టిక్ ప్లేట్ లు,గ్లాసులు అమ్మకూడదనే నిబంధనలతో శివ గణేష్ మండపం వద్ద జరిగే అన్నదాన కార్యక్రమంలో స్టీల్ ప్లేట్లను, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 4వ రోజు మహా అన్నదానం





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 18:** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి, టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు పొన్న స్వప్న మల్లయ్య పుణ్య దంపతులు,హనుమాండ్ల విమల రాఘవరెడ్డి పుణ్య దంపతుల చే 4 వ రోజు మహా అన్న దానం చేయడం జరిగినది. తదుపరి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, టిఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు పొన్న స్వప్న మల్లయ్య, సిద్ధి వినాయకుని పూజలు చేసి ప్రజలందరు బాగుండాలని మరియు ఉద్యోగ ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల సమస్యలన్నీ తొలిగిపోవాలని కోరుకుంటూ శ్రీ సిద్ధి వినాయకుని సిరిసిల్ల చేనేత కార్మికులు స్వయంగా నేసిన అగ్గిపెట్టలో పట్టు శాలువాను శ్రీ సిద్ధి వినాయకునికి బహుకరించడం జరిగినది.ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు జిల్లా లోని ప్రజలందరికీ ఉండాలని తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల సమస్యలు అన్ని కూడా శ్రీ సిద్ధి వినాయక ఆశీస్సులతో తొందరలోనే పరిష్కారం కావాలని తెలుపడం జరిగినది. మరియు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగినది. ముఖ్య అతిధులు కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు దేశ్ పాండే, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, శ్రీపతి మంజుల బాపురావు, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస రావు దేశపాండే, సభ్యులు అందరూ కలిసి పొన్న స్వప్న మల్లయ్య, హనుమాండ్ల విమల రాఘవరెడ్డి పుణ్య దంపతులను ఘనంగా సన్మానం చేయడం జరిగినది. మరియు ముఖ్య అతిథి. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష ,కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్ , కస్తూరి నాగేశ్వర్ హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు శ్రీపతి బాపురావు సైశీద్ల మొండయ్య బొడ్డు శ్రావణ్ కుమార్ భూముల రామ్మోహన్ సతీష్ కుమార్ తిరుపతి రెడ్డి సునీత ఎన్. సత్యనారాయణ టి.తిరుపతి రాంకుమార్ రాజేందర్ బెక్కం ఉషన్న టీఎన్జీవో కాలనీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

**అంబేద్కర్ పై దుష్ప్రచారం చేస్తున్న పుస్తక ప్రచురణలను అడ్డుకోవాలి..**

**ఆర్ పి ఐ రెండు తెలుగు రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు..**

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్..**



**మహేశ్వరం, సెప్టెంబర్ 18, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పుస్తక ప్రచురణను చేపట్టిన హమారా ప్రసాద్ (పంది ప్రసాద్) పై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రెండు తెలుగు రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హమార ప్రసాద్ ను అరెస్టు చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలతో గణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అతడిని అరెస్టు చేయడం జరిగిన అదే తీరుగా తిరిగి అంబేద్కర్ పై విషం కక్కడం చేస్తున్నాడని వారు గుర్తు చేశారు. హమార ప్రసాద్ ను తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దళితులను రెచ్చగొట్టి సమాజంలో శాంతికి భంగం కలిగిస్తున్నాడని వారు మండిపడ్డారు. అతనిని కఠినంగా శిక్షించి పుస్తకాలను సీజ్ చేస్తూ ప్రచురణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతిసారి అంబేద్కర్ పై విషం కక్కుతూ అవమానకరంగా ఒక కుట్రపూరితంగా ఆర్ఎస్ఎస్ శక్తుల అండదండలతో కుట్రలు చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇంత దారుణం జరుగుతున్న మాట్లాడకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు విప్పాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు దాసరి ప్రభు, అప్పలరాజు, అంబేద్కర్ సంఘం నాయకులు సునీల్ కుమార్, గంధం స్వామి, ప్రకాష్ జర్నలిస్టులు కల్పన, పద్మ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ వేగవంతం చేసి పకడ్బందీగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026 :** జిల్లా అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండలంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, విద్యా సంస్థలు, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులు పరిశీలించి పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో నేపథ్యంలో ప్రభుత్వం భూగర్భ జల మట్టాన్ని పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంట, ఊట కుంట, నీటి కుంటల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. వర్షపు నీటిని పొలాలలోనే నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెంపు, పంటలకు నీటి లభ్యత కలుగుతాయని తెలిపారు. ఫార్మ్ పాండ్ పనులను నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అచలాపూర్ గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు భాగంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన, ఓటర్ల వివరాల ధృవీకరణ, అభ్యంతరాలు, సంబంధిత రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేలా వేగం పెంచాలని, అర్హులైన ఓటర్ల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయడంతో పాటు తొలగింపులు, మార్పులు, చేర్పులకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ప్రజల నుంచి అందే అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, రికార్డులను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు. గ్రామంలోని మహాదేవ వేద పాఠశాలను సందర్శించి ప్రధాన అర్చకులు/వేద పాఠశాల నిర్వాహకులతో మాట్లాడి పాఠశాల నిర్వహణ, వేద విద్యాబోధన, పురాతన గ్రంథాల వివరాలను తెలుసుకున్నారు. జ్ఞాన భారతం ప్రాజెక్టులో భాగంగా పురాతన తాళపత్ర గ్రంథాలు, చేతిరాత ప్రతులు, ఇతర ప్రాచీన మాన్యుస్క్రిప్టులను గుర్తించి, వాటి వివరాలను నమోదు చేయడం, సంరక్షించడం, డిజిటలైజేషన్‌కు అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విలువైన పురాతన గ్రంథ సంపదను భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్మించిన సామాజిక ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ నీరు నేరుగా పంట పొలాలలోకి ప్రవహించకుండా, ఆ నీటిని ఇంకుడు గుంత ద్వారా భూమిలోకి ఇంకేలా ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అధికారులు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, మెనూ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు, విద్యా సంబంధిత అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ప్రక్రియ పురోగతి, బూత్ స్థాయి అధికారుల పనితీరు, పెండింగ్‌లో ఉన్న ధృవీకరణలు, అభ్యంతరాలు, దరఖాస్తులు, రికార్డుల పరిశీలనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి దశలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 18, 2026:** ఓటరు జాబితా సమగ్ర సవరణ - 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి, అభ్యంతరాలు/ సవరణలు ఉంటే నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1, 2026 ను అర్హత తేదీగా తీసుకుని ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆమోదించిన, సవరించిన కార్యాచరణ ప్రకారం ఆగస్టు 17వ తేదీ నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువు ఉంటుందని, క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి పరిష్కరించే ప్రక్రియ ఆగస్టు 17వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. నవంబర్ 9వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. సవరించిన కార్యాచరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు



అవగాహన కల్పించాలని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీల తరఫున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సవరించిన కార్యాచరణను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ శ్రీరామ యూత్ గణేశ్ మండలి వద్ద కుంకుమ పూజ



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 18 :** భీమారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కొలువుదీరిన శ్రీరామ యూత్ గణేశ్ మండలి వద్ద శుక్రవారం కుంకుమ పూజ అత్యంత ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు పురస్కరించుకుని ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని మండపం నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు . మండలి నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయగా, పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# 22న చెన్నూర్‌లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**పోస్టర్ ఆవిష్కరించిన సీఐ బన్సిలాల్.**



**చెన్నూర్, పోరు తెలంగాణ , సెప్టెంబర్ 18 :** చెన్నూర్ సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22వ తేదీ మంగళవారం నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బన్సిలాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ జాడి తిరుపతి, లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షుడు లయన్ నిమ్మల సాగర్, కోశాధికారి లయన్ సౌడం శ్రీనివాస్, లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు, లయన్ బండం మహేష్, లయన్ సౌడం సంతోష్,లయన్ పప్పిరెడ్డి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బన్సిలాల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందిస్తూ లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ తరపున పూర్తి మద్దతు, సహకారం అందిస్తామని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అక్రమ కేసులతో వేధిస్తున్నారు

**బాధితుల ఆవేదన**




**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,సెప్టెంబర్ 18 :** అక్రమ కేసులతో కూసుమంచి ఎస్ఐ వేధిస్తున్నారని కూసుమంచి మండలం, కేసవాపురం గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాసరావు, రజనీ, మందపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు . ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు వేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పోటు ప్రదీప్, పోటు తిరుమలరావు అనే ఇద్దరు వ్యక్తులు రాళ్ళు, కర్రలతో తమ భూమిలోకి వచ్చి గొడవ చేసారని, వారిపై పోలీసులకు పిర్యాదు పట్టించుకోలేదని తెలిపారు. పైగా తామే దాడి చేశామంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రదీప్, తిరుమలరావు మాపై కూసుమంచి పోలీసులకు ఫి ర్యాదు చేశారని తెలిపారు . ఈ ఘటనపై తా ము ఉన్నతాధికారులైన డీజీపీకి 03.11.2025 న ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.. ఈ విషయం తెలిసి, కక్ష సాధింపు చర్యగా కూసుమంచి ఎస్సై తమపై అక్రమ సెక్షన్లతో కేసు నమోదు చేసారని, ఇటీవల కోర్టు నుంచి ఈ కేసు గురించి ఛార్జిషీట్ వచ్చిందంటూ తమను స్టేషన్ పిలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశిల్దార్, సర్వేయర్ గ్రామానికి వచ్చి విచారణ చేసి, తమకు వ్యతిరేకంగా, ప్రదీప్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. అబద్ధపు సంఖ్యలతో, ఎస్సారెస్పీ కాలువ ఉన్న భూమిని మట్టి రోడ్డుగా మాత్రమే చూపుతూ అధికారులు తప్పుడు నివేదికలు తయారు చేశారనీ ఆరోపించారు. మాకు జరిగిన ఈ అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేసులను తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# వృద్ధుడికి భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ కె.హరిత



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కుమారుడు పోషణ, బాగోగులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు మల్లయ్యను జిల్లా కలెక్టర్ కె.హరిత శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో స్వయంగా కలిశారు. సమస్యను విని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.

# పోలీసు సిబ్బందికి స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**పోరు తెలంగాణ, సెప్టెంబర్ 18 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ స్వయంగా భక్తులకు, పోలీసు సిబ్బందికి అన్నప్రసాదాన్ని వడ్డించారు.పోలీసు సిబ్బందితో కలిసి భోజనం చేసి, వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, విధుల నిర్వహణలో పరస్పర సహకారం, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు.

# కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు





**భద్రాద్రి కొత్తగూడెం, (పోరు తెలంగాణ పినపాక నియోజవర్గ ప్రతినిధి) అశ్వాపురం: సెప్టెంబర్18** : అశ్వాపురం వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ విఘ్నేశ్వర స్వామి 27వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# మారుమూల గ్రామాలకు రక్షిత త్రాగునీటి సరఫరాకు చర్యలు

## అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలకు రక్షిత త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. శుక్రవారం లింగాపూర్ మండలం కంచనపల్లి గ్రామపంచాయతీని సందర్శించి త్రాగునీటి సరఫరా వ్యవస్థను ఆయన పరిశీలించారు. రక్షిత త్రాగునీరు వినియోగించకపోవడం వల్ల వివిధ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పరిసర గ్రామ పంచాయతీలను కలుపుకుని ఉమ్మడి వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని అదనపు కలెక్టర్ వివరించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అందుబాటులో ఉన్న వనరులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అరవింద్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, నీతి ఆయోగ్ కో–ఆర్డినేటర్ డా. బాలరాజు రాజారాం, సర్పంచ్ కనక పార్వతి, ఉప సర్పంచ్ కనక జ్యోతి రామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో రైతులకు మరింత ప్రయోజనం

## అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ తెలిపారు. శుక్రవారం కౌటాల మండలం బారేపల్లి గ్రామ శివారులో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా భూ కొలతల అధికారి వినయ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. నక్షాలు లేని గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నామని, దీనివల్ల భవిష్యత్తులో రైతుల మధ్య గట్ల తగాదాలు తలెత్తవని అదనపు కలెక్టర్ వివరించారు. రికార్డుల్లో ఉన్నట్టుగానే రైతుల భూమి విస్తీర్ణం నమోదవుతుందని, భూ తగాదాలకు ఆస్కారం లేకుండా సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెదురు వస్తువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

## కలెక్టర్ కె.హరిత .....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వెదురుతో తయారుచేసిన వస్తువుల వినియోగం ద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. వెదురు పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, మేదరులు తయారుచేసే వెదురు వస్తువులను కొనుగోలు చేసి వారి కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కలెక్టర్ కోరారు. మేదర కులస్తులు నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తామని, అర్హులైన మేదర కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వెదురు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా మేదరులు తయారుచేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించగా, వెదురుతో చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను ఆమెకు అందజేశారు.

# పోచంలొద్ది ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ తనిఖీ



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పోచంలొద్ది ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, తరగతి గదుల బోధన, వసతి గృహ నిర్వహణ, భోజనశాల, వంటశాల, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆహారం నాణ్యత, వసతి సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పోషకాహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థినులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీతో పాఠశాల నిర్వహణపై మరింత బాధ్యతతో పనిచేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026:** జిల్లాలో జాతీయ రహదారి 63 రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంపల్లి, అచెల్లి, రుద్రారంలో చేయూత పెన్షన్ లబ్ధిదారుల నమోదు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని వెంపల్లి, అచెల్లి, రుద్రారం గ్రామాల్లో చేయూత పెన్షన్ లబ్ధిదారుల డాక్యుమెంట్లు పరిశీలించి మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. అనంతరం అచెల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రయ్య, కార్యదర్శులు ప్రవీన్ కుమార్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# బీట్ బజార్ వినాయక మండపంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు








**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, సెప్టెంబర్ 18** : లక్షెట్టిపేట లోని బీట్ బజార్ లో గల గణేష్ మండలి లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అత్యంత వైభవంగా స్వామివారిని కొలుచుకున్నారు. స్వామివారికి 108 నైవేద్యాలను సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరైనారు. ఈ సందర్భంగా మండపం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది పూజానంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# లోనవెల్లిలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్‌పూర్ (టి) మండలం లోనవెల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటి, మండల వ్యవసాయ అధికారి భూక్య గిరీషన్ పాల్గొని రైతులకు సాగు వివరాలు వివరించారు. బోరు లేదా నీటి సౌకర్యం ఉన్న రైతులకు ఆయిల్ పామ్ సాగు మంచి అవకాశమని అధికారులు తెలిపారు.ఆయిల్ పామ్ నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై 25--35 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం అందిస్తుంది. మొదటి నాలుగు సంవత్సరాల గర్భకాలంలో ఇంటర్ క్రాప్ సాగు చేసుకోవచ్చు. ఈ కాలంలో ఎకరాకు ఏటా ?4,200 నిర్వహణ, ఇంటర్ క్రాప్ ఖర్చుల కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుంది. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు కూడా సమకూరుస్తారు. ఎకరాకు 57 మొక్కలు నాటే ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ లభిస్తుంది. తెలంగాణ ఆయిల్ పామ్ మిషన్ కింద అర్హులైన రైతులు ఈ దీర్ఘకాలిక పంట సాగుకు ముందుకు రావాలని, పూర్తి సాంకేతిక సహాయం అందిస్తామని అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో లోనవెల్లి గ్రామ సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్, విశాల్, శంకర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు ప్రణాళికల రూపకల్పన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026:** గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో గ్రామ సమృద్ధి, స్థితిస్థాపక ప్రణాళిక అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధి, ఆదాయ వనరులు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిని మెరుగుపరిచే లక్ష్యంతో గ్రామ సమృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల అవసరాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు గ్రామాల అవసరాలు, సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని, గ్రామ పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను పరిశీలించాలని, ప్రతిపాదనలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమన్వయం చేయాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, విద్య, వైద్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర రంగాలకు సంబంధించిన అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలతో ప్రణాళికను అనుసంధానం చేయాలని, వివిధ శాఖల నుంచి వచ్చే పథకాలు, నిధులను గ్రామ సమృద్ధి ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమృద్ధి ప్రణాళిక అమలు, పురోగతిని జిల్లా స్థాయిలో పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను జిల్లా, మండల స్థాయిలో సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ సమృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, వైద్యం, విద్య, నీటి పారుదల, మున్సిపల్, ఎం ఎస్ ఎం ఈ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి సీనియర్ అధికారులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రణాళిక అమలు పురోగతిని సమీక్షిస్తూ, గ్రామసభల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సంబంధిత శాఖల కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామపంచాయతీలు, సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ అవసరాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్‌కు

# కాగజ్‌నగర్ విద్యార్థి ఎంపిక



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ మండలం పెద్దపల్లి జిల్లాలో గురువారం నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, యూత్ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల (కాగజ్‌నగర్ బాలురు-1) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థి సయ్యద్ అర్హాన్, 10వ తరగతి విద్యార్థి వి. పవన సుత రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో సయ్యద్ అర్హాన్ అద్భుత ప్రదర్శనతో హర్యానాలో జరగబోయే జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఎంపికైన సయ్యద్ అర్హాన్‌తో పాటు ప్రతిభ కనబరిచిన వి. పవన సుతను ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ జీవన్ లాల్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు బి. రాజశేఖర్, ఎన్. ప్రభాకర్ అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేసి, కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ ఎస్ టి ఏ-2026 ప్రధాన పోటీలకు శ్రీకారం

### పాల్వంచ-కొత్తగూడెం వేదికగా 300 మందికి పైగా టెన్నిస్ క్రీడాకారుల సందడి





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 18(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ-కొత్తగూడెం జంట నగరాల వేదికగా నిర్వహిస్తున్న ఏ ఐ ఎస్ టి ఏ - 2026 సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రధాన పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, జిల్లా ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఐఏఎస్, ఎస్ జీ ఈ ఎఫ్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి (ఎన్ ఎస్ ఆర్) బెలూన్లు ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మందికి పైగా క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో ఇంతటి స్థాయిలో సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌కు పాల్వంచ-కొత్తగూడెం వేదిక కావడం గర్వకారణమన్నారు. జాతీయ స్థాయి క్రీడాకారుల ఆటతీరును స్థానిక క్రీడాకారులు ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా వారిలో స్ఫూర్తి పెరుగుతుందని, పాల్వంచ నుంచి భవిష్యత్‌లో జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. 85 ఏళ్లు దాటిన క్రీడాకారులు సైతం ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ క్రీడకు మరింత ప్రాధాన్యత కల్పించడంతో పాటు క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఎస్ జి ఈ ఎఫ్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి మాట్లాడుతూ పాల్వంచను క్రీడా రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా తనవంతు సహకారం అందిస్తానన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి, కార్యదర్శి జకరయ్య, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లులను అభినందించారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ టి ఏ లీగల్ అడ్వైజర్, మాజీ న్యాయమూర్తి రామకృష్ణ, మేయర్ మూడ్ గణేష్, జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు,ఏ ఐ ఎస్ టి ఏ కార్యదర్శి రాంబాబు, సాబీర్ పాషా, కార్పొరేటర్లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు

## 'భారత్ సముద్ర మథనం' షురూ

# సముద్ర గర్భంలో దాగిన చమురు కోసం భారీ ఆపరేషన్!




భారత్ ఇంధన భద్రత లక్ష్యంగా, ఆయిల్ ఇండియా ?15,000 కోట్లతో లోతైన సముద్రంలో చమురు, గ్యాస్ అన్వేషణ చేపడుతోంది. కృష్ణా-గోదావరి, అండమాన్ బేసిన్లలో 8 డీప్‌వాటర్ బావుల తవ్వకానికి ప్రణాళికలున్నాయి. కేంద్రం 'సముద్ర మంథన్' పథకం ద్వారా ?84,084 కోట్లతో మద్దతునిస్తోంది. 2030-31 నాటికి దేశీయ ఉత్పత్తి పెంచి, దిగుమతులపై ఆధారపడటం తగ్గించడమే ఈ భారీ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. భారత్ ఇంధన భద్రతను బలోపేతం చేసుకునే దిశగా కీలక అడుగు వేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఆఇఎల్) వచ్చే మూడేళ్లలో దేశంలోని లోతైన, అత్యంత లోతైన సముద్ర ప్రాంతాల్లో చమురు, సహజ వాయువు కోసం భారీ స్థాయిలో అన్వేషణ చేపట్టనుంది. ఇందుకోసం దాదాపు రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టాలని సంస్థ నిర్ణయించింది. ఈ ప్రణాళికలో సుమారు ఎనిమిది లోతైన సముద్ర అన్వేషణ బావులు తవ్వే అవకాశం ఉందని OIL చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రంజిత్ రాథ్ తెలిపారు. అయితే తుది బావుల సంఖ్య సీస్మిక్ డేటా విశ్లేషణ ఆధారంగా నిర్ణయించనున్నారు.

**నాలుగు కీలక సముద్ర బేసిన్లపై ఫోకస్**

ఆయిల్ ఇండియా ప్రస్తుతం అండమాన్, కృష్ణా-గోదావరి (KG), మహానది, కేరళ-కొంకణ్ సముద్ర అవక్షేప బేసిన్లలో అన్వేషణపై దృష్టి పెట్టింది. కృష్ణా-గోదావ, మహానది బేసిన్లలో సంస్థ ఇప్పటికే రెండు చొప్పున బ్లాకులను సొంతం చేసుకుంది. దాదాపు 48,000 చదరపు కిలోమీటర్ల లోతైన, అత్యంత లోతైన సముద్ర ప్రాంతంలో 2డి, 3డి సీస్మిక్ సర్వేలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఆ డేటాను విశ్లేషించడంతో పాటు పాత సీస్మిక్ డేటాను కూడా రీ-ప్రాసెస్ చేస్తున్నారు. అండమాన్ బేసిన్‌లో ఇప్పటికే సహజ వాయువు ఉనికికి ప్రోత్సాహకరమైన సంకేతాలు లభించాయి. శ్రీ విజయపురం-2లో గ్యాస్ ఉనికిని గుర్తించగా, శ్రీ విజయపురం-3లో గ్యాస్ డిస్కవరీ నమోదైందని ఆయిల్ ఇండియా వెల్లడించింది. దీంతో ఈ ప్రాంతంలో మరింత లోతైన అన్వేషణకు ప్రాధాన్యం పెరిగింది.

**'సముద్ర మంథన్'తో కేంద్రం అండ**

లోతైన సముద్రంలో చమురు, గ్యాస్ అన్వేషణ ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 'సముద్ర మంథన్--నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ స్కీమ్'కు రూ. 84,084 కోట్ల కేటాయింపుతో ఆమోదం తెలిపింది. ఈ పథకం 2030-31 వరకు అమల్లో ఉంటుంది. లోతైన సముద్ర అన్వేషణ బావుల తవ్వకానికి ప్రభుత్వం అర్హత కలిగిన వ్యయంలో 50 శాతం వరకు లేదా ఒక్కో బావికి రూ. 675 కోట్లు -- ఏది తక్కువైతే అది అందించనుంది. పథకంలో 60 డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ బావుల తవ్వకానికి రూ. 43,200 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా 2030-31 నాటికి దేశీయ చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచడం, కొత్త హైడ్రోకార్బన్ నిల్వలను గుర్తించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అన్వేషణ విజయవంతమైతే దేశ హైడ్రోకార్బన్ వనరుల నిల్వలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని కేంద్రం చెబుతోంది.

**విదేశీ ఆస్తులపైనా దృష్టి**

దేశీయ అన్వేషణతో పాటు ఆయిల్ ఇండియా విదేశాల్లోనూ చమురు, గ్యాస్ ఆస్తులపై దృష్టి కొనసాగిస్తోంది. సంస్థకు రష్యా, వెనిజులా, నైజీరియా, గాబన్, లిబియా, మొజాంబిక్, బంగ్లాదేశ్లో కార్యకలాపాలు ఉన్నాయి. ఆయిల్ ఇండియా విదేశీ జుఢా ఆస్తుల కొనుగోళ్లను కూడా తన వ్యూహంలో భాగంగా కొనసాగిస్తోంది.

**దేశ ఇంధన భద్రతకు కీలకమా?**

భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు వినియోగదారుల్లో మూడో స్థానంలో ఉంది. దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా దిగుమతి ఆధారితతను కొంత మేర తగ్గించి ఇంధన భద్రతను బలోపేతం చేయాలన్నది కేంద్రం, ప్రభుత్వ రంగ చమురు సంస్థల ప్రధాన లక్ష్యం. అయితే సముద్రంలో అన్వేషణ నుంచి వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు సీస్మిక్ సర్వేలు, డ్రిల్లింగ్, నిల్వల నిర్ధారణ, ఆర్థిక సాధ్యాసాధ్యాల పరిశీలన వంటి అనేక దశలు ఉంటాయి. అందువల్ల రూ. 15,000 కోట్ల పెట్టుబడి తక్షణమే దేశీయ చమురు ఉత్పత్తిని పెంచుతుందని కాకుండా, భవిష్యత్ చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించే భారీ అన్వేషణ కార్యక్రమంగా చూడాలి.

# ఏపీలో రూ.15,000 కోట్ల పెట్టుబడి

# 45 వేల మందికి ఉపాధి అవకాశాలు సీఎం కీలక ఒప్పందం!



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. దుగరాజపట్నంలో వీణా భాగస్వామ్యంతో రూ.15 వేల కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు కానుంది, 45 వేల ఉద్యోగాలు. ఎస్ఐపీబీ ద్వారా మరో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు, 19 వేల ఉద్యోగాలకు ఆమోదం లభించింది. పోర్టులు, తయారీ, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది బలం. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు కోసం మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (వీణా)తో ఏపీ ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీ మారిటైమ్ బోర్డు--విశాఖపట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన చీూఎఖా-ాఖా సంస్థతో వీణా ఈ ఒప్పందం చేసుకుంది.

**రూ.15 వేల కోట్ల పెట్టుబడి.. 45 వేల మందికి ఉపాధి**

దుగరాజపట్నం గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ కోసం రానున్న ఐదేళ్లలో సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని వీణా ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, రిపేర్, సర్వీసెస్, అనుబంధ పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. ప్రతిపాదిత షిప్‌యార్డ్‌కు ఏడాదికి 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యం ఉండనుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా దీనిని అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించే అవకాశం కూడా ఉంది. దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్టు ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఈ క్లస్టర్‌కు వీణాను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

**రూ.22,177 కోట్ల పెట్టుబడులకు SIPB ఆమోదం**

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. మొత్తం రూ.22,177.84 కోట్ల పెట్టుబడులు, సుమారు 19,739 ఉద్యోగాల కల్పనకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధనం, ఐటీ, కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటకం, క్వాంటమ్ టెక్నాలజీ, షిప్‌బిల్డింగ్ తదితర రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్ రూ.8,000 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టును చేపట్టనుంది. దీనివల్ల 3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష ఉద్యోగాలు కలగనున్నాయి. మై హోమ్ ఇండస్ట్రీస్ పల్నాడులో రూ.3,000 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది.

**హార్డ్‌వేర్ తయారీ హబ్ ఏర్పాటు!**

అమరావతిలో క్వాంటమ్ హార్డ్‌వేర్, క్వాంటమ్ ఏఐ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పలు సంస్థలకు కూడా ఆమోదం లభించింది. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ హబ్‌లను అభివృద్ధి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్, క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు.

**పోర్టులు-లాజిస్టిక్స్-పరిశ్రమలకు అనుసంధానం**

రాష్ట్రంలోని పోర్టులను కేవలం కార్గో రవాణా కేంద్రాలుగా కాకుండా లాజిస్టిక్స్, షిప్‌బిల్డింగ్, గోదాములు, తయారీ, అనుబంధ పరిశ్రమల సమగ్ర ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. పోర్టులు, రైల్వేలు, రోడ్లు, ఎయిర్ కార్గో, అంతర్గత జల రవాణాను అనుసంధానం చేసి ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధికి తైవాన్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు 10వ తరగతి నుంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.

**రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీపై ఫోకస్**

రేర్ ఎర్త్ మినరల్స్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమలు, పరిశోధన, తయారీ రంగాలను అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్ర లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన 21 ఎస్ఐపీబీ సమావేశాల్లో కలిపి 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించినట్లు ప్రభుత్వం తెలిపింది. వీటి ద్వారా సుమారు రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని వెల్లడించింది. తాజాగా దుగరాజపట్నం షిప్‌యార్డ్‌తో పాటు భారీ పెట్టుబడులకు ఆమోదం లభించడంతో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి, పోర్ట్ ఆధారిత ఎకానమీపై ప్రభుత్వం మరింత దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

# బైక్‌లకు పెద్ద టైర్లు, స్కూటీలకు చిన్న టైర్లు ఎందుకు ఉంటాయి? అసలు కారణం ఇదే..!



దీఅనివం ఎతీవం: బైక్‌లు, స్కూటీలు రెండూ మనం మన దైనందిన జీవితంలో ఎక్కువగా ఉపయోగించే వాహనాలే. కానీ ఈ రెండింటినీ పక్కపక్కన పెట్టి చూస్తే, మీకు ఒక చిన్న తేడా కనిపిస్తుంది. అదే టైర్ సైజు. బైక్‌కు పెద్ద టైరు, స్కూటీకి.. మనం ప్రతిరోజూ బైక్‌లు, స్కూటర్లపై ప్రయాణించినప్పటికీ, టైర్ సైజుపై పెద్దగా శ్రద్ధ పెట్టము. బైక్‌లకు పెద్ద టైర్లు, స్కూటర్లకు చిన్న టైర్లు ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా గమనించారా?

బైక్‌కి, స్కూటీకి టైర్ సైజులో ఎందుకు తేడా ఉంటుంది?

బైక్‌లు, స్కూటీలు రెండూ మనం మన దైనందిన జీవితంలో ఎక్కువగా ఉపయోగించే వాహనాలే. కానీ ఈ రెండింటినీ పక్కపక్కన పెట్టి చూస్తే, మీకు ఒక చిన్న తేడా కనిపిస్తుంది. అదే టైర్ సైజు. బైక్‌కు పెద్ద టైరు, స్కూటీకి చిన్న టైరు ఇచ్చి ఉంటారు. దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మనం స్పష్టంగా చూడవచ్చు.

బైక్‌లకు పెద్ద టైర్లు ఎందుకు ఉంటాయి?

బైక్‌లకు పెద్ద టైర్లు ఇవ్వడానికి ప్రధాన కారణం అవి రోడ్డుపై అందించే పట్టు. మనం వేగంగా వెళ్తున్నప్పుడు, గుంతలు, రాళ్లు, స్పీడ్ బ్రేకర్ల వంటి అనేక అడ్డంకులను ఎదుర్కొంటాము. మనకు పెద్ద టైర్లు ఉంటే వీటన్నింటినీ మనం సులభంగా అధిగమించవచ్చు. అంతేకాకుండా మనం మన బైక్‌లను ఎక్కువగా సుదూర ప్రయాణాలకు, హైవేపై వేగంగా నడపడానికి ఉపయోగిస్తాము. అందువల్ల బైక్‌ను సమతుల్యంగా ఉంచడంలో పెద్ద టైర్లు చాలా సహాయపడతాయి. వేగంగా వెళ్తున్నప్పుడు బైక్‌ను నియంత్రించడానికి ఇది చాలా ముఖ్యం. అందుకే చాలా బైక్‌లు పెద్ద సైజు టైర్లను ఉపయోగిస్తాయి.

స్కూటీకి చిన్న టైర్లు ఎందుకు ఉంటాయి?

స్కూటీ టైరు చిన్నగా ఉండటానికి ప్రధాన కారణం దాని డిజైన్. బైక్‌పై, స్కూటీపై కూర్చునే భంగిమలో తేడా ఉంటుంది. బైక్‌పై మనం ఇంజిన్‌కు ఇరువైపులా కాళ్లు పెట్టుకుని కూర్చుంటాము. కానీ, స్కూటీలో మన కాళ్లను ముందుకు పెట్టుకోవడానికి వీలుగా ఫ్లోర్‌బోర్డ్ ఉంటుంది. మనం సౌకర్యవంతంగా కూర్చుని ప్రయాణించడానికి వీలుగా స్కూటీని రూపొందించారు. ఈ డిజైన్‌కు చిన్న టైర్లు మాత్రమే సరిగ్గా సరిపోతాయి.

కాంపాక్ట్ డిజైన్

మనం నగరంలో ఎక్కువగా స్కూటీలను ఉపయోగిస్తాము. ఆఫీసుకు, కాలేజీకి లేదా మార్కెట్‌కు వంటి తక్కువ దూరాలకు ప్రయాణించడానికి స్కూటీలు చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. నగర ట్రాఫిక్‌లో మీరు నెమ్మదిగా నడపాలి, తరచుగా మలుపులు తిరగాలి.. బ్రేకులు వేయాలి. ఇలాంటి సమయాల్లో స్కూటీ కాంపాక్ట్ డిజైన్ చాలా ఉపయోగపడుతుంది. వాహనానికి చిన్న టైర్లు ఉంటే అది సరిగ్గా నడవదని అనుకోవడం తప్పు. కేవలం టైరు పరిమాణం మాత్రమే వాహనం పనితీరును నిర్ణయించదు. టైరు వెడల్పు, రబ్బరు నాణ్యత, గాలి, రహదారి పరిస్థితులు, వాహనం బరువు వంటి అనేక అంశాలు వాహనం ఎలా నడుస్తుందో నిర్ణయిస్తాయి. అన్ని బైక్‌లకు పెద్ద టైర్లు, అన్ని స్కూటీలకు చిన్న టైర్లు ఉంటాయని చెప్పలేము. కొన్ని స్కూటీలు పెద్ద టైర్లను, కొన్ని బైక్‌లు చిన్న టైర్లను ఉపయోగిస్తాయి. వాహనం మోడల్‌ను బట్టి, దాని వినియోగాన్ని బట్టి టైర్ పరిమాణం మారుతూ ఉంటుంది. ఇంజనీర్లు ప్రతి వాహనాన్ని దాని ఉద్దేశించిన వినియోగానికి అనుగుణంగా రూపొందిస్తారు. టైర్ పరిమాణం కూడా ఒక ముఖ్యమైన అంశం అనేది గమనించదగ్గ విషయం.